క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భువనగిరి : భువనగిరి పట్టణంలో అదివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ సాయికృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జగదేవ్‌పూర్ చౌరస్తా గాంధీ పార్కు, ప్రిన్స్‌కార్నర్ నుంచి వీరభద్ర షాపింగ్ మాల్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఎల్టీ కేవీ లైన్స్ మీదికి లైన్ షిఫ్ట్ కారణంగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎల్ఐసీ కార్యాలయం, పోలీస్ స్టేషన్, రైతు బజార్, జిల్లా కోర్టు, బస్టాండ్‌కు ఎదురుగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎస్వీ కాంప్లెక్స్, గాస్పల్ చర్చి, గాంధీ పార్కు, ప్రిన్స్‌కార్నర్, కొత్త బస్టాండ్, వినాయక చౌరస్తా, వీరభద్ర షాపింగ్ మాల్ ప్రాంతాలలో గృహాలు, వ్యాపార, వాణిజ్య సముదాయాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుంతున్నారు.

సోషల్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ

ఆత్మకూరు(ఎం): సోషల్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌లో ఆత్మకూరు (ఎం) మండలం కూరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జి. సోనుకు ద్వితీయ బహుమతి లభించింది. జిల్లా విద్యాధికారి సత్యనారాయణ చేతుల మీదుగా సోను ద్వితీయ బహుమతిని అందుకున్నారు. ద్వితీయ బహుమతిని అందుకున్న సోనును ప్రధానోపాధ్యాయుడు మిర్యాల దామోదర్, సోషల్ టీచర్ జి. సైదులుతో పాటు సిబ్బంది అభినందించారు.

మోత్కూరు పట్టణ అధ్యక్షుడిగా మహేష్

మోత్కూరు : విద్యార్థుల రాజకీయ పార్టీ మోత్కూరు పట్టణ అధ్యక్షుడిగా మల్లెబోయిన మహేష్ ముదిరాజ్‌ను నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేష్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన వెంట విద్యార్థి రాజకీయ పార్టీ నాయకులు అన్నెపు హరిబాబు, మందుల విఘ్నేష్, కోమటి అనిల్, కుమార్, పాలడుగు సాయి, దేశపాక శివ, సూరారం భరత్ తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ బహూకరణ

గుండాల : విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యను కొనసాగించాలని రోటరీ క్లబ్ జిల్లా అధ్యక్షుడు కడిపె నర్సింగరావు సూచించారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఆ క్లబ్ కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, న్యాయవాది ఎం.ఎ.రహీం, బి.ఆగేశ్వర్‌రావు, బాలయ్య యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.డి.గౌసొద్దీన్, మాజీ సర్పంచ్ సంగి బాలకృష్ణ, కె.మాధవి, ఉపాధ్యాయులు పి.యాదగిరి, జోజప్ప, సంతోష, సుధారాణి, కమలాకర్, బ్రహ్మచారి, మధు, నరేంద్ర, రవి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.5 కోట్ల వ్యయంతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం సీసీ రోడ్డు నిర్మాణం పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. వెంట మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, నాయకులు డాక్టర్ గుర్రం లక్ష్మినర్సింహారెడ్డి, పైళ్ల సోమిరెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, సింగిల్‌విండో చైర్మన్, పేలపూడి వెంకటేశ్వర్లు, రాచకొండ బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న హమాలీల సమ్మె

భువనగిరి : సివిల్ సప్లయ్ హమాలీలకు పెంచిన కూలి రెట్ల జీఓను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భువనగిరి పట్టణంలోని గోడౌన్ వద్ద కార్మికుల చేస్తున్న సమ్మె శనివారం నాటికి నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా కార్మికులు ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యానికిగాను కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, సివిల్ సప్లయి హమాలీ కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, శ్రీనివాస్, బస్వయ్య, జగన్, స్వామి, సత్యనారాయణ, గణేష్, మైసయ్య, శ్రీనివాస్, పాల్గొన్నారు.

పంతంగిలో బైక్ చోరీ

చౌటుప్పల్ రూరల్: గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌ను చోరీ చేశారు. ఈ ఘటన చౌటుప్పల్ మండలం పంతంగి స్టేజి వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పంతంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఉపాధ్యాయుడు ఆన్‌డ్యూటీ మీద గత నెల 28న నల్లగొండ వెళ్లడానికి స్టేజి వద్ద టీ తాగడానికి బైక్ నిలిపాడు.అక్కడే ఉన్న గుర్తుతెలియని వ్యక్తి ఆ బైక్‌ను ఎత్తుకెళ్లాడు. బైక్‌ను చోరీ చేసిన దుండగుడు ఎక్కడి నుంచో ఓ స్కూటీని దొంగిలించి వదిలేసి వెళ్ళాడు.ఈ ఘటనపై 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు.గత నెల 28న పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు కేసు నమోదు చేయకుండా పోలీసులు నిర్లక్ష్యం చేశారని ఉపాధ్యాయుడు వాపోతున్నాడు.శనివారం పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా తిరిగి ఫిర్యాదు రాసి ఇవ్వాలని ఎస్ఐ లక్ష్మయ్య చెప్పడంతో మరోసారి ఫిర్యాదు ఇచ్చినట్లు ఉపాధ్యాయుడు తెలిపారు.

డ్రెయినేజీ అస్తవ్యస్తం



చౌటుప్పల్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రధాన ద్వారం ఎదుట నిలిచిన పనులు



డ్రెయినేజీ నిర్మాణ పనులు పూర్తయినా ఇరువైపులా మట్టి పోయకుండా విడిచిపెట్టిన కాంట్రాక్టర్

- ఎక్కడికక్కడ అసంపూర్తిగా దర్శనం
- రోజులతరబడి కొనసాగుతున్న పనులు
- పనులు పూర్తయిన ప్రాంతాల్లో డ్రెయినేజీ వెంట పోయని మట్టి
- అవస్థలు పడుతున్న దుకాణాదారులు, వాహనదారులు

చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జాతీయ రహదారికి ఇరువైపులా సర్వీస్‌రోడ్ల వెంట నిర్మిస్తున్న డ్రెయినేజీ నిర్మాణ పనులు ఇష్టారాజ్యంగా సాగుతున్నాయి. పనులు చేపట్టి ఇప్పటికే నాలుగు నెలలు గడిచినా అసంపూర్తిగానే మిగిలిపోయాయి. ప్రారంభించిన పనులు అదే పద్ధతితో చేయకపోవడం మూలంగా ప్రస్తుతం అస్తవ్యస్తంగా మారాయి. ఎక్కడ చూసినా సగంసగం పనులే దర్శనమిస్తున్నాయి.

అసంపూర్తిగా వదిలేస్తున్న నిర్మాణ పనులు

పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నుంచి ఎలిమినేటి మాధవరెడ్డి బీఈడీ కార్యాలయం వరకు అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణ చేయనున్నారు. అందులో భాగంగా ఇరువైపులా డ్రైనేజీ పనులు చేపట్టారు. గత ఏడాది ఆగస్టు నెలలో డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. కానీ ఇప్పటి వరకు సగం పనులు కూడా పూర్తవ్వని పరిస్థితులు నెలకొన్నాయి. మొదలుపెట్టిన ప్రాంతం నుంచి నేరుగా ముందుకు ఒకే విధంగా పనులు చేయకుండా అక్కడ కొంత ఇక్కడ కొంత భాగం పనులు చేస్తున్నారు. అలా చాలా ప్రాంతాలలో నిర్మాణ పనులు అసంపూర్తిగా వదిలేశారు. దీంతో దుకాణాలు, నివాస సముదాయాల ముందు ఇబ్బందికరంగా మారింది.

ఎక్కడ చూసినా మట్టి కుప్పలు

గత ఐదు నెలలుగా పట్టణంలో ఎక్కడ చూసినా మట్టి కుప్పలు, దుమ్ము దర్శనమిస్తుంది. ఏ ఒక్క పక్కన కూడా పనులు పూర్తి అయిన దాఖలాలు లేవు. సర్వీస్‌రోడ్డు ఎక్కాలంటేనే భయభ్రాంతులకు గురికావాల్సి వస్తుంది. సర్వీస్‌రోడ్ల మధ్యన, పక్క భాగాలలో ఉన్న మట్టి కుప్పలతో ప్రమాదాలు చోటు చేసుకోవడం, వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతుంది. నివాస సముదాయాలు, దుకాణాలలోకి దుమ్ము చేరుతోంది. నిర్మాణాలు పూర్తయిన ప్రాంతాలలో మట్టి పోయకపోవడం, రోడ్డుపైనే మట్టి కుప్పలు ఉండడంతో దుకాణాలకు వచ్చే వచ్చే వ్యక్తులు తమ వాహనాలను రోడ్డుపైనే నిలుపుతున్నారు. ఈ పరిస్థితి సైతం ప్రమాదాలకు ఆస్కారంగా మారుతోంది.

ప్రమాదకరంగా డ్రెయినీజీ నిర్మాణ పనులు

పట్టణ కేంద్రంలో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణ పనులు పలు ప్రాంతాలలో ప్రమాదకరంగా మారాయి. సగం సగం చేసి మిగతా సగ బాగం పనులు ఆపారు. దాంతో అర్ధాంతరంగా నిలిచిపోయిన ప్రాంతాలలో రోడ్డు ప్రమాదకరంగా మారింది. చిన్నకొండూర్ చౌరస్తాలో సగం బాగం పని పూర్తి చేసి మరోసగం పనులు అలాగే వదిలేశారు. వ్యవసాయ మార్కెట్ ముందు, సీపీఎం పార్టీ కార్యాలయం, బస్టాండ్, తంగడపల్లిచౌరస్తా, భాస్కర్ టాకీస్ తదితర ప్రాంతాలలో సగం పనులు చేపట్టి మిగతా సగం చేయకుండా వదిలేయడంతో పైబాగం నుండి వచ్చే మురుగునీరు అక్కడ నిలిచి దుర్గంధాన్ని వెదజల్లుతోంది. దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. పనుల్లో వేగం పెంచాల్సి ఉన్నా పర్యవేక్షణ లోపం కారణంగా నిదానంగా సాగుతున్నాయి.

పనులు పూర్తి చేయాలి



డ్రెయినేజీల నిర్మాణ పనులు ప్రారంభించి నెలలు గడుస్తున్నాయి. దుకాణాల ముందు కనీసం ద్విచక్ర వాహనాలు సైతం నిలుప లేని పరిస్థితి నెలకొంది. దాంతో ఆయా వాహనాలు రోడ్డుపైనే నిలుపుతున్నారు. ఆ క్రమంలో సర్వీస్‌రోడ్లు నిత్యం ట్రాఫిక్ వలయంలో చిక్కుకుంటున్నాయి. ఏమాత్రం ఆలస్యం చేయకుండా పనులను వేగంగా పూర్తి చేయాలి.

– మాధవరెడ్డి, వ్యాపారి

యాజమాన్యం నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు



పరిశ్రమను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని పెద్దకందుకూరు గ్రామంలోని ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు సంభవిస్తున్నాయని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని పెద్దకందుకూరు గ్రామంలోని ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమలో భారీ పేలుడు సంభవించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య శనివారం సంఘటనా స్థలాన్ని పరిశీలించి, ప్రమాదానికి గల కారణాలు అడిగితెలుసుకున్నారు. కార్మికుల ప్రాణాలతో యాజమాన్యం చెలగాటం అడుతుందని ఆగ్రహం వ్యక్త చేశారు. కార్మికులకు సరైన వసతులు కూడా కల్పించడం లేదని, యాజమాన్యంపై తప్పకుండా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని తెలిపారు.

యాజమాన్యం ఆదుకోవాలి :మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాన్ని పరిశ్రమ యాజమాన్యం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. అదేవిధంగా గాయాలైన వారికి తగిన చికిత్స అందించి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇలాంటి ప్రమాదాలు జరగడం చాలా బాధాకరమని, భవిష్యత్తులో జరగకుండా చూసుకోవాలని తెలిపారు. కార్మికులు కూడా జాగ్రత్తగా సేఫ్టీలను పాటించి తమ పనులను చేసుకోవాలని సూచించారు.

వ్యవసాయ పనిముట్లు ప్రారంభం

యాదగిరిగుట్ట: స్వయం సహాయక సంఘాల చే కస్టమ్ హైరింగ్ సెంటర్ (సీహెచ్‌సీ)చే ట్రాక్టర్, రోటవేటర్, బేలర్ ఎస్ఆర్ఎల్ఎం స్కీమ్‌లో భాగంగా కొనుగోలు చేసిన వ్యవసాయ పనిముట్లను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదగిరిగుట్ట పట్టణంలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు మండలానికి రూ.12.40లక్షలతో ట్రాక్టర్, కల్టివేటర్, రొటోవేటర్ బేలర్, యాదగిరిగుట్ట మండలానికి రూ.12.05లక్షలతో ట్రాక్టర్, రొటోవేటర్, బెలర్, రాజాపేట మండలానికి రూ.3.50లక్షలతో బేలర్‌ను అందజేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి.నాగిరెడ్డి, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి భరత్‌గౌడ్, ఎంపీడీవో నవీన్, సెర్ప్ సిబ్బంది, స్వయం సహాయ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ

భువనగిరి : యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూర్ గ్రామ పరిధిలోని ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో జరిగిన పేలుడులో మృతి చెందిన కనకయ్య మృతదేహాన్ని జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆస్పత్రిలో పరామర్శించారు. అనంతరం పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించారు.

నూతన కమిటీకి సన్మానం

ఆలేరురూరల్: ఆలేరు మండల పద్మశాలి సంఘం నూతక కమిటీ ఎన్నికైన సందర్భంగా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక గెస్ట్‌హౌజ్‌లో మాజీ ఎంపీటీసీ జూకంటి అనురాధఅనీల్ ఆధ్వర్యంలో శనివారం కమిటీ సభ్యులను పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా శన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సామల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు అమృతం నరసింహులు, చింతకింది బలరాం, గుండు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి అంకం రాజు, కోశాధికారి అంకం మల్లేశం, రామరుషి పాల్గొన్నారు.

సెలవు దినంగా ప్రకటించాలని వినతి

భువనగిరి : సేవలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ శనివారం లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్‌నాయక్ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. బంజార జాతిని ఏకం చేసి సన్మార్గంలో నడవాలని సూచించిన గొప్ప వ్యక్తి అన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో నరేష్ నాయక్, కిషన్‌నాయక్, చంద్రబాన్‌నాయక్‌లు ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే



ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్ రూరల్: ఆంథోళ్ మైసమ్మ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.మండలంలోని దండుమల్కాపురం గ్రామ పరిధిలోని ఆంథోళ్ మైసమ్మ,రామలింగేశ్వరస్వామి దేవాలయాల నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి పాలకవర్గ సభ్యులను సన్మానించారు. ఆంథోళ్ మైసమ్మ దేవాలయ చైర్మన్‌గా చిలుకూరి మల్లారెడ్డి, పాలకవర్గ సభ్యులుగా బుర్ర స్వామి,యాదమ్మ, అత్తాపురం అంజిరెడ్డి, చిట్టంపల్లి జంగయ్య,కంచర్ల ప్రవీణ్‌రెడ్డి, ఎలువర్తి రవీందర్,గుండ్ల ఆశోక్,ఎల్లంకి రమేష్‌చారి,సోమ రాఘవేందర్‌రెడ్డి, ఫక్కిరు గణేష్‌రెడ్డి,చేపూరి మహేష్,ఈడ్డుల పరమేష్‌యాదవ్, పబ్బు కిరణ్‌గౌడ్‌ను దేవాదాయధర్మదాయ శాఖ నియమించింది.అదేవిధంగా రామలింగేశ్వరస్వామి దేవాలయ చైర్మన్‌గా మల్కాజిగిరి బాబు,పాలకవర్గ సభ్యులుగా ముదిగొండ రమేష్,నెల్లికంటి హరిప్రసాద్,మీసాల బాలమణీ,బొమ్మిరెడ్డి లింగారెడ్డి లను నియమిస్తు దేవాదాయధర్మదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కార్యక్రమంలో చౌటుప్పల్ మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి,కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ పబ్బు రాజుగౌడ్,ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, రామస్వామి లచ్చిరెడ్డి,అత్తపురం భూపాల్‌రెడ్డి,కంచర్ల అశ్విన్‌రెడ్డి,మాజీ ఎంపిటిసి చిట్టంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నాణ్యమైన నీటిని సరఫరా చేయాలి

చౌటుప్పల్ : ఇటీవల మునుగోడు నియోజకవర్గంలో మళ్లీ ఫ్లోరైడ్ జాడలు కన్పిస్తున్నాయని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు నాణ్యమైన మంచినీటిని సరఫరా చేయాలని సూచించారు. నియోజకవర్గానికి సంబందించి మిషన్‌భగీరథ అధికారులతో శనివారం మునుగోడులోని తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. యాదాద్రిభువనగిరి, నల్లగొండ జిల్లాల అధికారులతోపాటు మండలాల అధికారులతో అంశాలవారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో భగీరథ నీటిని సరఫరా చేసే ట్యాంకులలలో స్థానికంగా ఉన్న బోరు నీరు కలువకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో నల్లగొండ సీఈ వెంకటేశ్వర్లు, యాదాద్రి ఎస్ఈ కృష్ణయ్య, చౌటుప్పల్ డీఈలు లక్ష్మీనారాయణ, ధీన్‌దయాల్, భువనగిరి ఈఈ కరుణాకర్ పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

చౌటుప్పల్ : సీపీఎస్-యూపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి, ప్రధానకార్యదర్శి వెంకట్‌లు డిమాండ్ చేశారు. యూటీఎఫ్ స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడకు భయలుదేరిన 9వ రాష్ట్ర మహాసభ పతాకజాత శనివారం పట్టణ కేంద్రానికి చేరుకుంది. స్థానిక బస్‌స్టేషన్ వద్ద యూటీఎఫ్ ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు యాదయ్య, ముత్యాలు, మమత, వెంకట్‌రెడ్డి, రామకృష్టారెడ్డి, శ్రీనివాస్, పరమేశం, ప్రభాకర్, మల్లారెడ్డి, అనిత, భిక్షపతి, అంజయ్య, నాగభూషణం, సత్తయ్య, కరుణాకర్, కృష్టారెడ్డి, శంకరయ్య, రఫీ, ఖయ్యూం పాల్గొన్నారు.

యాదగిరి క్షేత్రంలో టీవీ కళాకారులు



ఆలయ సన్నిధిలో జబర్దస్త్ ఆర్టిస్టులు

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారిని జబర్దస్త్ ఆర్టిస్టులు, నవీన్, వినోద్, అప్పరావు, బాబులు శనివారం రాత్రి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గర్భాలయంలోని స్వయంభూ, ప్రతిష్టా అలంకారమూర్తులను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలి

మోత్కూరు : దాతలు స్వచ్ఛందంగా ఉచితంగా అందించే పదవ తరగతి స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మినర్సింహారెడ్డి అన్నారు. మోత్కూరు రెడ్‌క్రాస్ డైరెక్టర్, బుజిలాపురం మాజీ సర్పంచ్ విశిష్ట సేవా రత్న విద్యా నేస్తం అవార్డు అందుకున్న సందర్భంగా ఆయనకు జ్ఞాపికను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. భాస్కరాచారి కుమారుడు సూరోజు రవి జ్ఞాపకార్థం అందజేస్తున్న దాతలు జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుబడు సూరాజు భాస్కరాచారి, రిటైర్డ్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ యాదలక్ష్మి దంపతులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహ్మారెడ్డి, రవి, కరుణాకర్, వెంకటేశ్వర్లు, భవాని, మహేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల తయారీపై అవగాహన

భువనగిరి : మండలంలోని రాయగిరి గ్రామ పరిధిలో ఉన్న యూనిటీ ఫార్మసీ కళాశాలలో శనివారం ఫార్మసీ విద్యార్థులకు ఇంటర్‌షిప్, ప్రాజెక్టుల తయారీపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ మెనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ సింధు కార్యక్రమానికి హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ సరిత పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ప్రాధాన్యం ఇవ్వాలి



రామన్నపేటలో బుడిగజంగాల సమస్యలు తెలుసుకుంటున్న సీపీఐ నాయకులు

రామన్నపేట : ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో బుడిగ జంగాల వారిగా ప్రాధాన్యతను ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ కోరారు. శనివారం మండలకేంద్రంలోని జంగాల కాలనీలో సమస్యలపై సర్వే నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో 50 కుటుంబాల వారు స్వంత ప్లాట్లు కలిగి ఆర్థికస్తోమత లేక ఇండ్లు కట్టుకోలేక పోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల సహాయకార్యదర్శి ఎర్ర అర్జున్‌గౌడ్, గంగాపురం వెంకటయ్య, క్లెం యాదగిరి, కిష్టయ్య, మత్స్యగిరి, యాదగిరి, నర్సింహ, లలిత, శోభ, మారెమ్మ, సైదమ్మ, సైదులు, స్వామి పాల్గొన్నారు.

ఇంటిస్థలాలు ఇప్పించాలని వినతి

చౌటుప్పల్ : మలిదశ తెలంగాణ ఉద్యమంలో అవిశ్రాంతంగా పోరాటాలు నిర్వహించిన తమకు గుర్తింపుగా ప్రభుత్వం ద్వారా ఇంటిస్థలాలు ఇప్పించాలని కోరుతూ మండలానికి చెందిన ఉద్యమకారులు శనివారం ఆర్డీఓ వి.శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉప్పు కృష్ణ, బోరెం ప్రకాష్‌రెడ్డి, గుండెల లింగస్వామి, ఎండీ.ఇబ్రహీం, కట్టెల లింగస్వామి, గుంటోజు అంజనేయచారి, బోయ లింగస్వామి, బర్రె సుధాకర్, ఎస్‌కె.మున్నా, గరిశె మహేష్ ఉన్నారు.

చెక్కులు మంజూరు

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి చెందిన కోరె రేఖ, బుషిగంపల రమ్య, దిగోజు లావణ్య, కోరె నవ్య, కొనన నవనీత, మార్గం శిరీష లకు కల్యాణ లక్ష్మి పథకం కింద ఆర్థిక సహాయం చెక్కులు మంజూరు అయినట్లు మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఆర్థిక సహాయం మంజూరు అయిన లబ్దిదారులు ఆదివారం యాదగిరిగుట్టలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య చేతుల మీదుగా తీసుకోవాలని ఆయన కోరారు.

తహసీల్దార్‌కు వినతి

రామన్నపేట: రామన్నపేట కోర్టు సముదాయాన్ని మొదట ప్రతిపాదించిన స్థలంలోనే నిర్మించాలని సీపీఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. కోర్టు భవనాలను మొదటి ప్రతిపాదించిన కొమ్మాయిగూడెం రోడ్డులోనే నిర్మించాలని కోరుతూ వివిధ గ్రామాలకు చెందిన రైతులతో కలిసి తహసీల్దార్ సి.లాల్‌బహదూర్‌కు వినతిపత్రంను సమర్పించారు. కార్యక్రమంలో మాజీఎంపీటీసీ ఎండీ రెహాన్, కల్లూరి నాగేష్, గొరిగె సోములు, బావండ్లపల్లి బాలరాజు, శానగొండ వెంకటేశ్వర్లు, ఎర్ర రవీందర్, పొట్లచెర్వు నాగయ్య, ఎర్ర వెంకటేశం, బాలగోని నర్సింహ, గుండు లింగయ్య, వీరమల్ల ముత్తయ్య, ఎర్ర సత్తయ్య, గోపగోని శంకరయ్య, భాస్కర్, రాము పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఆత్మకూరు(ఎం): టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలండర్, డైరీలను శనివారం మండల కేంద్రంలో ఎంఈఓ కొత్త మహదేవరెడ్డి చేతుల మీదుగా అవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు అరూరు ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి దొడ్డి రవి, సీనియర్ నాయకులు కట్టా రమేష్, డి. వెంకన్న, ఉపాధ్యాయులు కొనతం శ్రీనువాస్, వెలిమినేటి సోమయ్య, రాందయాకర్‌రెడ్డి, రామకృష్ణ, గడ్డమీద శ్రీను, సంధ్యారాణి, అశ్విని, శిరీష తదితరులు పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

గుండాల : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డైరీ, క్యాలెండర్‌లను శనివారం సీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ములుపటి యాదయ్య, మండల ప్రధాన కార్యదర్శి పులకరం వెంకటేష్, డి.వెంకట్‌రాంరెడ్డి, డి.వీరయ్య, రాజ్‌కుమార్ పాల్, భానుప్రకాష్, లావణ్య, లింగయ్య, తదితరులున్నారు.

ఒకరికి గాయాలు

మోత్కూరు: టీవీఎస్ మోపెడ్‌పై వెళ్తున్న వ్యక్తిని టాటా ఏస్ ఢీకొట్టడంతో గాయాలయ్యాయి. ఈ ఘటన మోత్కూరు మండలం దాచారం గ్రామ స్టేజీ వద్ద శనివారం జరిగింది. దాచారం గ్రామానికి చెందిన చల్లా యాదయ్య తన మోపెడ్‌పై వెళ్తుండగా.. గ్రామ స్టేజీ వద్ద తుంగతుర్తి నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న టాటా ఏస్ వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యాదయ్య గాయపడ్డాడు. అతడిని చికిత్స నిమిత్తం నార్కట్‌పల్లిలోని కామినేని ఆస్పత్రికి తరలించారు. టాటా ఏస్ వాహనం మోపెడ్‌ను ఢీకొట్టిన అనంతరం పక్కనే ఉన్న మిషన్ భగీరథ పైపులైన్‌ను ఢీకొట్టి ఆగిపోయింది. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

భువనగిరి : చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి మాధవిలత అన్నారు. పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో ప్యానల్ లాయర్స్, పారా లీగల్ వలంటీర్లకు చట్టాలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో శనివారం పాల్గొని మాట్లాడారు. ప్యానల్ లాయర్స్‌తో పాటు పారా లీగల్ వలంటర్లీకు జ్యూవెనిల్, ఆస్తి హక్కులు, కార్మిక చట్టాలు, భూసేకరణ చట్టాలు, బాల్య వివాహాల నిషేధంపై అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఉష్రశ్రీ, అదనపు సీనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్, డిప్యూటి లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శంకర్, చీఫ్ న్యాయ సహాయ న్యాయవాదులు జైపాల్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

రామన్నపేట : కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కల్లుగీత కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు డిమాండ్ చేశారు. శనివారం కొమ్మాయిగూడెం గ్రామంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాటమయ్య రక్షణకిట్లను గీతకార్మికులకు అందరికీ అందజేయాలని, రియల్‌ఎస్టేట్ వ్యాపారం పేరుతో జరుగుతున్న తాటిచెట్ల నరికివేతను అడ్డుకోవాలని, బెల్టుషాపులను నియంత్రించాలని, తాటివనాలను పెంచేందుకు గ్రామానికి ఐదు ఎకరాల స్థలంను కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సొసైటీఅధ్యక్షుడు ఎర్ర వెంకటేశం, బాలగోని నర్సింహ, గోపగోని మీనయ్య, గుండు లింగయ్య, ఎర్ర సత్తయ్య, వీరమల్ల నర్సింహ, గోపగోని శంకరయ్య, కల్లూరి మల్లేశం, ఆకిటి స్వామి, వీరమల్ల ముత్తయ్య, ఆకటి గణేష్, గోపగోని భాస్కర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం



జంగయ్యను సన్మానిస్తున్న గ్రామస్తులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జలాల్‌పురం గ్రామానికి చెందిన నిరుపేద శాపాక నర్సింహ, అండాలు దంపతుల చిన్న కుమారుడు శాపాక జంగయ్య పోలీస్‌కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించాడు. దాంతో శనివారం గ్రామం నుంచి పోలీస్ ఉద్యోగానికి ఎంపిక కావడం పట్ల హర్షం చేస్తూ గ్రామస్తులు అతడికి శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శాపాక బిక్షపతి, శంకర్, గోరంటి ప్రదీప్‌రెడ్డి, బైరు వెంకటేశ్, బైరు బాలరాజు, పాలకూర్ల నవీన్, శివాజీ, సూర్యనారాయణ, ఎండీ మక్బూల్, శాపాక పెద్ద జంగయ్య, లింగస్వామి పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.20వేల విరాళం



పోలీసులకు నగదు అందజేస్తున్న ఆటోయూనియన్ నాయకులు

రామన్నపేట : సిరిపురం గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి గ్రామానికి చెందిన ఆటో యూనియన్ వారు ఇరవైవేల రూపాయల విరాళం అందజేశారు. శనివారం సీఐ ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్ఐ మల్లయ్యలకు నగదును అందజేశారు. శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి రాములు, ఉపాధ్యక్షుడు కూనూరు సైదులు, సభ్యులు గోవర్ధన్, సంజీవ, బందారపు వెంకటయ్య, కూనూరు వెంకటేశం అంజయ్య, రమేష్, సిలువేరు సత్తయ్య, పోలేపాక క్రిష్ణ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వేతనాలు చెల్లించాలి

ఆలేరురూరల్: మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేలు రూపాయల వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బోడ ఉదయభాగ్య కోరారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మధ్యాహ్నం భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జూకంటి పవన్, సిఐటీయు నాయకులు బాలరాజు, రాములమ్మ, విజయ, సంపత్, పద్మ, రాణి, రేణుక, రమాదేవి, సంపూర్ణ, పాల్గొన్నారు.

సబ్జెక్టులపై పట్టు సాధించాలి

చౌటుప్పల్ : విద్యార్థులు అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్ట్ రాష్ట్ర ప్రదానకార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సోషల్ ఫోరమ్, గాంధీ గ్లోబల్ ట్రస్ట్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ట్రినిటీ హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్ర ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ చైర్మన్ కెవీబీ.కృష్టారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి సారించాలి

బొమ్మలరామారం : పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు గ్రామాల్లో వీధి దీపాలు,పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి సారించాలని మండల నోడల్ అధికారి జ్యోతి కుమార్ సూచించారు.మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజా త్రివిక్రమ్,పర్యవేక్షకులు గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి,ఎంపీవో శ్రీ మాలిని రెడ్డి, ఏపివో శ్రీలక్ష్మి, వెలుగు రమణ పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకుని నిరసన

మోత్కూరు : సివిల్ సప్లయ్ హమాలీలు రాష్ట్ర కమిషనర్‌తో కుదిరిన రేట్ల ఒప్పంద జీఓను విడుదల చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మోత్కూరు సివిల్ సప్లై గోదాం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి నాలుగవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా హమాలీ కార్మికులు కళ్లకు నల్ల గంతలు కట్టుకొని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సమ్మెలో హమాలీ కార్మికుల జిల్లా అధ్యక్షుడు పల్లె శ్రీనివాస్, పురుగుల రవి, జీడయ్య, జంగ నర్సయ్య, మహేష్, వెంకటయ్య, పరశురాములు, యాదగిరి, అనిల్, కిష్టయ్య, మచ్చగిరి,పాల్గొన్నారు.

డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు దుర్వినియోగం

వలిగొండ: మండల కేంద్రంలోని పలు హోటళ్లు, కిరాణా దుకాణాల్లో డొమెస్టిక్(గృహ అవసరాలకు వినియోగించే) గ్యాస్ సిలిండర్లు వినియోగిస్తుండడంతో.. విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం సివిల్ సప్లై అధికారులు దాడులు నిర్వహించి 10 గ్యాస్ సిలిండర్లను పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సివిల్ సప్లై అధికారులు రాజారాణి, బాలమణి తెలిపారు.

గురుకుల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

రాజాపేట : రాజాపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సురేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు 1 ఫిబ్రవరి 2025 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

కొనసాగుతున్న శిక్షణ తరగతులు

భువనగిరిటౌన్ : ప్యానల్ లాయర్లు, పారా లీగల్ వలంటీర్లకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రెండవరోజు భువనగిరిలోని పెన్షనర్ల భవనంలో శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్య దర్శి మాధవిలత ముఖ్య అతిథిగా హాజరై అవగాహన కల్పించారు. లాయర్లు, పారా లీగల్ వలంటీర్లు పాల్గొన్నారు.